క్లుప్తంగా

ఘనంగా సన్మానం


మందకృష్ణతో టీఎమ్‌ఎమ్‌ఎస్‌ఎం నాయకులు

సిరిసిల్ల అర్బన్: ముంబైకి చెందిన టీఎంఎం ఎస్ఎం నాయకులు మందకృష్ణ మాదిగను హైదరాబాద్‌లో సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా టీఎంఎంఎస్ఎం అధ్యక్షుడు ఎర్రోళ్ల లక్ష్మణ్ మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధించినందుకు మంద కృష్ణ మాదిగకు రుణపడి ఉంటారన్నారు. గంగ డోళ్ల రాజారామ్, బాబు, దేవానంద్, దశరథ్, హన్మంతు, దివాకర్, సుదర్శన్, తిమ్మయ్య, వెంకటేశ్, మహేశ్, తదితరులు పాల్గొన్నారు.

కార్యవర్గం ఎన్నిక


నవీన్‌కుమార్


శ్రీనివాస్

సిరిసిల్లటౌన్: జిల్లా కేంద్రంలోని శ్రీనగర్‌కాలనీ వెల్ఫేర్ సొసైటీ ఎన్నికలు సోమవారం జరిగాయి. అధ్యక్షుడిగా కందాల నవీన్‌కుమార్, ప్రధాన కార్యదర్శి దేవరకొండ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కుమ్మరవేని శ్రీనివాస్, అజ్మీరా భిక్కునాయక్, జంగిటి రాజు, కోశాధికారిగా లోకుర్తి తిరుపతి, సంయుక్త కార్యదర్శులుగా రాజేశం, ఇప్పనపల్లి రాజు, బోయినపల్లి వెంకట నర్సింగరావు, చకినాల భాస్కర్, పులి సంతోష్‌రాజ్, కార్యవర్గ సభ్యులు లద్దునూరి రామచంద్రం, దర్శనాల మురళి, చిదురాల రవిబాబులు ఎన్నికయ్యారు.

సమస్యలు పరిష్కరించాలని మంత్రికి వినతి

ముస్తాబాద్: మండలంలోని గూడూరులో పలు సమస్యల పరిష్కారానికి మంత్రి పొన్నం ప్రభాకర్‌ను సోమవారం కలిసి వినతిపత్రం అందజేసినట్లు కాంగ్రెస్ నాయకుడు చాకలి రాజశేఖర్ తెలిపారు. గ్రామంలో అర్హులైన ఇళ్లు లేని పేదలు ఎంతోమంది ఉన్నారని, వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని, హమాలీల కోసం కమ్యూనిటీ భవనాన్ని మంజూరు చేయాలని కోరామన్నారు. గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని మంత్రిని కోరినట్లు పేర్కొన్నారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించి, సిరిసిల్ల కాంగ్రెస్ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డికి లేఖ రాశారన్నారు.

మహిళలను వేధిస్తే చర్యలు


అవగాహన కల్పిస్తున్న ఎస్సై ఎల్లాగౌడ్

వీర్నపల్లి: మహిళలు, బాలికలను వేధింపుల గురిచేస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై ఎల్లాగౌడ్ అన్నారు. మండలకేంద్రంలో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో సోమవారం పోక్సో కేసులు, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మైనర్ బాలికల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులతో కలిసి కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

ముస్తాబాద్: మండలంలోని ఆవునూర్ మానేరు వాగునుంచి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను సోమవారం పట్టుకున్నామని ఎస్సై గణేశ్ తెలిపారు. ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్ల యజమానులతో పాటు ఇద్దరు డ్రైవర్లపై కేసులు నమోదు చేసి రిమాండ్‌కు తరలించామన్నారు. అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

గుండెపోటుతో ఒకరి మృతి

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రానికి చెందిన చిలివేరి గంగాప్రసాద్ (57) అనే బీడీ కార్మికుడు సోమవారం గుండెపోటుతో మృతిచెందాడు. మధ్యాహ్నం చాతిలో నొప్పి వస్తుందని కుటుంబ సభ్యులకు తెలిపాడు. వెంటనే ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు.మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. మృతుడికి భార్య, కుమారుడు ఉన్నారు.

పాత పింఛన్ విధానాన్ని పునరుద్ధరించాలి

సిరిసిల్ల: పాత పింఛన విధానాన్ని పునరుద్ధరించాలని తెలంగాణ కాంట్రిబ్యూటరీ పెన్షన్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి చేరాల తిరుపతి సోమవారం ఆయన ఓ ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా సీఎం రేవంత్ రెడ్డి చొరవచూపి పాత పింఛన్ పునరుద్ధరించేలా చూడాలన్నారు.


కృష్ణాష్టమి సందర్భంగా ముస్తాబాద్‌లో ఉట్టి కొడుతున్న చిన్నారులు


సిరిసిల్ల కల్చరల్ : కృష్ణుడు, గోపికల వేషధారణలో చిన్నారులు

ఘనంగా శ్రీకృష్ణాష్టమి

జిల్లావ్యాప్తంగా కృష్ణాష్టమి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. చిన్నారులు, కృష్ణుడు, గోపికల వేషధారణలో అలరించారు. పలు పాఠశాలల్లో కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించగా శ్రీ కృష్ణ జన్మాష్టమి విశిష్టతను వివరించారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. కృష్ణాష్టమి సందర్భంగా ఆలయాల్లో వేడుకలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని ప్రధాన కూడళ్లలో ఉట్టికొట్టే వేడుకలను నిర్వహించగా యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతలకు బహుమతులు అందజేశారు.

– సాక్షి నెట్‌వర్క్


సిరిసిల్ల టౌన్ : 'వివేకానంద విద్యానికేతన్'లో ఉట్టి కొడుతున్న చిన్నారులు


వీర్నపల్లి: ఉట్టి కొడుతున్న యువకులు


సిరిసిల్ల కల్చరల్: భారతి విద్యాలయంలో..


తంగళ్లపల్లి: సారంపల్లిలో శ్రీకృష్ణ, గోపికల వేషధారణలో చిన్నారులు


సిరిసిల్ల: కొత్త బస్టాండ్‌లో జరిగిన కృష్ణాష్టమి వేడుకల్లో చిన్నారుల నృత్యాలు


వేములవాడ అర్బన్: సరస్వతి శిశు మందిర్‌లో విద్యార్థినుల కోలాటం


బోయినపల్లి: కోరెం అంగన్‌వాడీ కేంద్రంలో వివిధ వేషధారణలో చిన్నారులు


ఎల్లారెడ్డిపేట: గొల్లపల్లిలో ఉట్టి కొడుతున్న యువకులు



కోనరావుపేట: మండలంలోని ధర్మారం నుంచి పోతిరెడ్డిపల్లికు వెళ్లే దారిలో మూలమలుపులు ప్రమాదకరంగా మారాయి. ధర్మారం నుంచి ఎల్లారెడ్డిపేట మండలం పోతిరెడ్డిపల్లెకు తారురోడ్డు సౌకర్యం ఉంది. అయితే ఈ దారిలో పలుచోట్ల ఉన్న మూలమలుపులు ప్రమాదకరంగా మారాయి. వీటివద్ద ఎలాంటి సూచిక బోర్డులు లేకపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి మూలమలుపుల వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

సంప్రదించాల్సిన అధికారి: అంజయ్య, పంచాయతీ రాజ్ ఏఈ,
సెల్ నంబర్: 9848518443

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9440243048, 9705346626

డీజే యజమానిపై కేసు


డీజే, ఆటోను సీజ్ చేస్తున్న పోలీసులు

తంగళ్లపల్లి: అనుమతులు లేకుండా డీజే బాక్సులు ఏర్పాటుచేసి ప్రజలను ఇబ్బందులకు గురిచేసిన డీజే సెట్ యజమానిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్సై సుధాకర్ తెలిపిన వివరాల ప్రకారం .. నేరెళ్లకు చెందిన డీజే యజమాని మిరుపాల సతీశ్ పోలీసుల అనుమతులు లేకుండా అంకిరెడ్డిపల్లెలో రాత్రి డీజే సౌండ్ ఏర్పాటుచేశాడు. అర్ధరాత్రి దాటినా పెద్ద శబ్దాలతో ప్రజలను ఇబ్బందులకు గురిచేయడంతో ఏఎస్సై చంద్రమౌళి సిబ్బందితో చేరుకుని డీజేను సీజ్ చేశారు. డీజే యజమానితోపాటు డీజే నిర్వహిస్తున్న ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేశారు. కానిస్టేబుళ్లు ప్రశాంత్, సతీశ్, తదితరులు పాల్గొన్నారు.

వేములవాడ సమాచారం



వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి సన్నిధిలో శ్రావణ మాసం సందర్భంగా సోమవారం భక్తుల రద్దీ కొనసాగింది. సాయంత్రం 6 గంటల వరకు వసతి గదుల సమాచారం.

కాంప్లెక్స్ పేరు	ఖాళీల సంఖ్య	అద్దె రూ.
అమ్మవారి కాంప్లెక్స్	01	1,680
భీమేశ్వర సదన్ ఏసీ	08	1,344
భీమేశ్వర సదన్ సూట్స్	01	1,680
భీమేశ్వర గెస్ట్‌హౌస్	0	2,800
నందీశ్వర కాంప్లెక్స్ ఏసీ	02	1,008
నందీశ్వర నాన్‌ఏసీ	04	560
నందీశ్వర సూట్స్	01	2,800
లక్ష్మీగణపతి కాంప్లెక్స్	09	448
పార్వతీపురం స్పెషల్	08	672
పార్వతీపురం సాధారణ	02	336

– వేములవాడ

షరతులు లేకుండా రుణమాఫీ వర్తింపజేయాలి


మాట్లాడుతున్న తీపిరెడ్డి తిరుపతిరెడ్డి


వీర్నపల్లి: మాట్లాడుతున్న అంజయ్య

ఇల్లంతకుంట: రైతులకు ఎలాంటి షరతులు లేకుండా రూ.2లక్షల రుణమాఫీ చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు తీపిరెడ్డి తిరుపతిరెడ్డి అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ... ఇప్పటివరకు రైతులకు 50శాతం మాత్రమే రైతులకు రుణమాఫీ అయిందని, వ్యవసాయ కార్యాలయాలు, బ్యాంకు అధికారుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఆధార్ కార్డు, రేషన్ కార్డులతో సంబంధం లేకుండా రూ.2లక్షల వరకు రైతులకు రుణమాఫీ వర్తింపజేయాలన్నారు. బాలరాజు, శంకర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, అమర్, గంగయ్య, రాజేందర్ ,భూమి రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

వీర్నపల్లి: అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి జంగం అంజయ్య అన్నారు. సోమవారం మండలకేంద్రంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వం రూ.2లక్షల వరకు రుణమాఫీతో పాటు రైతు భరోసాను షరతులు లేకుండా వర్తింపజేయాలన్నారు. అర్హతలున్నా కొంతమంది రైతులకు రుణమాఫీ కాలేదని, వెంటనే మండలంలో వ్యవసాయ అధికారులతో సర్వే నిర్వహించి అర్హులైన వారికి రుణమాఫీ చేయాలన్నారు. కార్యక్రమంలో గౌరి రాజం, కోనేటి పర్శయ్య, జంగం చంద్రయ్యచ తదితరులు పాల్గొన్నారు.


ఎగ్లాస్‌పూర్‌లో మురుగుకాలువలో పేరుకుపోయిన చెత్త, పెరిగిన పిచ్చిమొక్కలు


గాంధీనగర్‌లో మురుగుకాలువ

అస్తవ్యస్తంగా పారిశుధ్యం

కోనరావుపేట: మండలకేంద్రంలో పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారింది. మురుగుకాలువల్లో చెత్తా చెదారం తొలగించకపోవడంతో వ్యాధులు ముసురుకుంటున్నాయి. కోనరావుపేటలోని పాత తహసీల్దార్ కార్యాలయం సమీపంలో, గ్రామ పంచాయతీ ముందు మురుగునీరు రోడ్డుపైనే పారుతుండటంతో దుర్గంధం వ్యాపిస్తోంది. కొన్ని రోజులుగా మురుగు కాలువల వద్ద పిచ్చిమొక్కలు తొలగించకపోవడంతో దోమలు వృద్ధిచెంది రోగాల బారినపడుతున్నామని ఆయా కాలనీ ప్రజలు ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి పారిశుధ్య పనులు చేపట్టాలని కోరుతున్నారు.

కమిటీ ఎన్నిక


ఎన్నికైన కార్యవర్గ సభ్యులు

ఇల్లంతకుంట: మండలకేంద్రంలోని మాల మహానాడు యువజన సంఘం కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇల్లంతకుంట మాల మహానాడు యువజన సంఘం అధ్యక్షుడిగా మామిడి హరీశ్, ఉపాధ్యక్షులుగా మామిడి మల్లికార్జున్, జక్కుల రమేశ్, ప్రధాన కార్యదర్శిగా రాకం సుమన్, కార్యదర్శిగా మామిడి శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా మామిడి రాజు, కోశాధికారిగా మామిడి చందు, సభ్యులుగా మామిడి కమలాకర్, రాజెల్లం, రజినికాంత్, హరీశ్, గౌరవాధ్యక్షులుగా జక్కుల రాజు, చాతర్ల రాజు ఎన్నికయ్యారు. ఎన్నికైన సభ్యులను సంఘం సభ్యులు సన్మానించారు.

ఎల్లారెడ్డిపేట: తాము మాదిగలకు వ్యతిరేకం కాదని.. అగ్రవర్ణ పార్టీలు ఉద్దేశపూర్వకంగానే తమను వ్యతిరేకులుగా చిత్రీకరిస్తున్నారని మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు రొడ్డ రామచంద్రం పేర్కొన్నారు. మండలకేంద్రంలో సోమవారం ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక కమిటీ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల్లో మండల కమిటీ కన్వీనర్‌గా ఎడ్ల సందీప్, ట్రెజరర్‌గా గట్టుపల్లి రవి, కో కన్వీనర్లుగా సుంకరి రాజ మల్లు, సురేందర్, రామిండ్ల సూర్యం, అనిల్, అంజయ్య, పాటి నర్సింలు, బాలయ్య, గడ్డి నరేశ్, చంటి నర్సయ్య, రవి, నీరటి రాజు, రేసు జగన్ ఎన్నికయ్యారు. రాష్ట్ర అధికార ప్రతినిధి ఎడ్ల రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

ఘనంగా సన్మానం

ఎల్లారెడ్డిపేట: ఎల్లారెడ్డిపేట ఉమ్మడి మండల వ్యవసాయాధికారి భూంరెడ్డి ఇటీవల బదిలీ కాగా, రాచర్లబొప్పాపూర్ మార్కెట్ కమిటీ కార్యాలయంలో సోమవారం భూంరెడ్డితో పాటు బదిలీ అయిన ఏఈవోలకు ఆత్మీయ వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. పలు పార్టీలకు చెందిన పలువురు నాయకులు భూంరెడ్డిని ఘనంగా సత్కరించారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య హాజరై మాట్లాడారు. సింగిల్‌విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ జంగిటి సత్తయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నర్సయ్య, మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, నాయకులు నర్సింహారెడ్డి, శంకర్‌నాయక్, దేవానందం, సీత్యానాయక్, గౌస్, బాబు, రాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నవరాత్రోత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి

కోనరావుపేట: రానున్న వినాయక చవితి వేడుకలను ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని వేములవాడ రూరల్ సీఐ శ్రీనివాస్ అన్నారు. సోమవారం ఆయన ఎస్సై శేఖర్ రెడ్డితో కలిసి పోలీస్‌స్టేషన్‌లో వినాయక మండపాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించినట్లయితే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

ఇల్లంతకుంట: గణపతి నవరాత్రోత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్సై శ్రీకాంత్ గౌడ్ అన్నారు. సోమవారం మండలంలోని పలుగ్రామాల యువకులతో పోలీస్‌స్టేషన్ ఆవరణలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.... మత్తు పదార్థాలకు యువకులు దూరంగా ఉండాలని సూచించారు. మండపాల వద్ద ఎలాంటి సంఘటనలు జరిగిన సమాచారం అందించాలన్నారు. సమావేశంలో వివిధ గ్రామాల యువకులు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: వినాయక నవరాత్రోత్సవాలను మండపాల నిర్వాహకులు శాంతియుతంగా జరుపుకోవాలని సీఐ శ్రీనివాస్‌గౌడ్, ఎస్సై రమాకాంత్ అన్నారు. మండలకేంద్రంలోని శివసాయి గార్డెన్‌లో అన్ని గ్రామాల ఉత్సవ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. వేడుకల్లో డీజేలకు అనుమతులు లేవన్నారు. అన్ని మండపాల్లోని వినాయక విగ్రహాలను ఒకే రోజు నిమజ్జనం చేసేలా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. సమావేశంలో వీర్నపల్లి, గంభీరావుపేట ఎస్సైలు ఎల్లాగౌడ్, రామ్మోహన్, పోలీస్ సిబ్బంది, మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.


ఇల్లంతకుంట: మాట్లాడుతున్న ఎస్సై శ్రీకాంత్‌గౌడ్

వీర్నపల్లి: వినాయక నవరాత్రోత్సవాల్లో డీజేలకు అనుమతి లేదని ఎస్సై ఎల్లాగౌడ్ అన్నారు. మండలంలోని అన్ని గ్రామాల డీజే కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. నిర్దేశించిన సమయంలోనే విగ్రహాలను నిమజ్జనం చేయాలన్నారు. కార్యక్రమంలో డీజే కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

జ్వరంతో వృద్ధుడి మృతి

కోనరావుపేట: మండలంలోని మామిడిపల్లి గ్రామానికి మారు లక్ష్మారెడ్డి (74) అనే వృద్ధుడు నాలుగు రోజులుగా జ్వరంతో బాధపడుతున్నాడు. ఇంటి వద్దే చికిత్స పొందుతూ సోమవారం మృతిచెందాడు. మృతుడికి భార్య జనవ్వ, కుమారులు తిరుపతి, రమణ ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

ఎల్లారెడ్డిపేట: మండలంలోని రాచర్లగొల్లపల్లిలో బైక్ అదుపుతప్పి ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. పదిరకు చెందిన గండికోట శ్రీని వాస్ పనినిమిత్తం రాచర్ల గొల్లపల్లికి వచ్చి తిరిగి వెళ్తుండగా ద్విచక్ర వాహనం అదుపుతప్పి తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

ట్రాక్టర్‌కు నిప్పంటించిన గుర్తు తెలియని వ్యక్తులు

ముస్తాబాద్: మండలకేంద్రంలోని జిగురు చంద్రం అనే రైతుకు చెందిన ట్రాక్టర్‌కు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించినట్లు బాధిత రైతు పోలీసులకు సోమవారం ఫిర్యాదు చేశాడు. గ్రామశివారులోని తన పొలంలో ట్రాక్టర్‌లో ఎరువు జారవేసి అక్కడే ట్రాక్టర్‌ను ఉంచినట్లు తెలిపాడు. సోమవారం తెల్లవారుజామున వెళ్లగా, ట్రాక్టర్ నుంచి పొగలు రావడంతో అప్రమత్తమై మంటలను ఆర్పివేసినట్లు తెలిపారు. అప్పటికే టైరు, సీట్లు కాలిపోయాయని ఆవేదన వ్యక్తం చేశాడు. కావాలనే కొందరు ట్రాక్టర్‌కు నిప్పు పెట్టారని ఫిర్యాదులో తెలిపాడు. దీనిపై పోలీసులు విచారణ చేపట్టారు.

హైదరాబాద్‌లో రోడ్డు ప్రమాదం.. లింగంపేటలో విషాదం


రమ్య (ఫైల్)

చందుర్తి(వేములవాడ): హైదరాబాద్‌లో సోమవారం సాయంత్రం జరిగిన ప్రమాదంలో చందుర్తి మండలంలోని లింగంపేటకు చెందిన యువతి మృతిచెందింది. ఈ సంఘటన గ్రామంలో విషాదం నింపింది. గ్రామస్తులు తెలిపిన వివరాలు. మండలంలోని లింగంపేటకు చెందిన కొంతం రమేశ్–ప్రమీల దంపతుల కూతురు రమ్య(22) హైదరాబాద్‌లో ఓ ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తుంది. సోమవారం విధులు ముగించుకొని తన గదికి వస్తుండగా వెనక నుంచి వచ్చిన గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. ఈ సంఘటనలో తీవ్రంగా గాయపడ్డ రమ్య అక్కడికక్కడే మృతిచెందినట్లు బంధువులు తెలిపారు.

ఉద్యోగం వచ్చిన ఆర్నెళ్లకే అసువులు బాసితివా బిడ్డా

కొంతం రమేశ్–ప్రమీల దంపతులకు కూతురు రమ్య, కుమారుడు సంతానం. బీటెక్ పూర్తి చేసిన రమ్యకు ఓ ప్రైవేట్ కంపెనీలో ఆరునెలల క్రితం ఉద్యోగం వచ్చింది. కూతురు రమ్య ఉద్యోగం చేస్తుండడంతో తమ కష్టాలు తీరుతాయని ఆశించారు. పెళ్లి చేసేందుకు సంబంధాలు వెతుకుతున్న సమయంలోనే ఇలా రోడ్డు ప్రమాదంతో రమ్య మృతిచెందడంతో వారి రోదనలు మిన్నంటాయి. ఈ విషయం తెలియగానే కుటుంబ సభ్యులు, బంధువులు హైదరాబాద్ తరలివెళ్లారు.

ఆర్థికసాయం అందజేత



ముస్తాబాద్: మండలంలోని పోతుగల్‌కు చెందిన ఎండీ రంజాన్ తండ్రి అనారోగ్యంతో మృతిచెందాడు. రంజాన్ భార్య, తల్లి అనారోగ్యానికి గురికాగా 2001–02 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు కుటుంబ సభ్యులకు రూ.27,800లను తమవంతు సాయంగా అందజేశారు. ఇక్కడ మాజీ ఎంపీటీసీ కొండాని బాలకిషన్, భానుచందర్, నవీన్, శ్రీనివాస్, జంగ బాలకిషన్ తదితరులున్నారు.